www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి : 02 | సంచిక : 27 | బుధవారం | 28 - 05 - 2025 | ఎడిటర్ : పి. జయరాం | పేజీలు : 8 | వెల : 4

## ప్రజల జీవితం వికసిస్తుంది



2




భారతీయ విద్యార్థులకు

## హెచ్చరిక

**అమెరికాలో అంతర్జాతీయ విద్యార్థులకు స్టూడెంట్ వీసా నిబంధనలపై ప్రభుత్వం హెచ్చరిక**

తొలిఅడుగు, డెస్క్ : అమెరికాలో ఉన్నత విద్య అభ్యసించాలనుకునే భారతీయ విద్యార్థులతో పాటు ఇతర అంతర్జాతీయ విద్యార్థులకు అమెరికా ప్రభుత్వం కీలకమైన హెచ్చరిక జారీ చేసింది. స్టూడెంట్ వీసా నిబంధనలను కచ్చితంగా 2లో..

## ఉగ్రవాదం అనే ముల్లును

# తొలగిస్తా..



- భారతదేశం నుండి ఉగ్రవాద ముల్లును తొలగించాలని తమ ప్రభుత్వం నిర్ణయించింది
- మన దేశాన్ని ప్రపంచంలో అగ్రస్థానంలో నిలబెట్టే లక్ష్యంతో ముందుకెళ్తున్నాం
- పాకిస్థాన్ మద్దతుతో దేశంలోకి ప్రవేశిస్తున్న ఉగ్రవాదమే ఆ ముల్లు అని, దాన్ని తొలగించాల్సిన సమయం వచ్చింది
- ప్రధాని నరేంద్ర మోదీ

తొలిఅడుగు, ప్రధాన ప్రతినిధి :
ఒక శరీరం ఎంత బలంగా ఉన్నా, ఒక ముల్లు గుచ్చుకుంటే ఎంతో నొప్పి కలుగుతుందని ప్రధాని నరేంద్ర మోదీ గుజరాత్ పర్యటన సందర్భంగా అన్నారు. పాకిస్థాన్ మద్దతుతో దేశంలోకి ప్రవేశిస్తున్న ఉగ్రవాదమే ఆ ముల్లు అని, దాన్ని తొలగించాల్సిన సమయం వచ్చిందని ఆయన గుర్తు చేశారు. మే 27, 2025న గాంధీనగర్‌లో రూ. 5,536 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన ప్రధాని.. దేశ భద్రత, అభివృద్ధి, సంస్కృతి, జాతీయ గౌరవం గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. గుజరాత్‌లోని ప్రతి మూలలో దేశభక్తిని చూశానని, ఇది కేవలం గుజరాత్‌కు మాత్రమే పరిమితం కాదన్నారు. ప్రతి భారతీయుడి హృదయంలో ఉందని మోదీ పేర్కొన్నారు. గుజరాత్ పర్యటనలో రెండో రోజు వడోదర, దాహోద్, భుజ్, అహ్మదాబాద్ వంటి ప్రాంతాలను సందర్శించిన తర్వాత మోదీ గాంధీనగర్‌లో పలు కార్యక్రమాలను ప్రారంభించారు. 1947 విభజన తర్వాత మొదలైన ఉగ్రవాద దాడులను గుర్తు చేసిన ఆయన, 'ఆ రోజు ముజాహిదీన్‌ను అంత మొందించి, సర్దార్ 2లో..

## అశాంతి సృష్టిస్తే మౌనంగా ఉండబోం



తొలిఅడుగు, న్యూఢిల్లీ : దేశంలో ఉగ్రవాద దాడుల ద్వారా అశాంతి సృష్టించాలని చూస్తే సహించేది లేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాకిస్థాన్‌ను హెచ్చరించారు. దేశ తొలి హోంమంత్రి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ సూచనలను నాటి పాలకులు పెడచెవిన పెట్టడం వల్లే గత 76 ఏళ్లుగా 2లో..

## అనుమతులివ్వండి



తొలిఅడుగు, న్యూఢిల్లీ : పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులు ఇవ్వాలని కేంద్ర పర్యావరణ, అటవీశాఖ మంత్రి భూపేందర్ యాదవ్‌ను రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. ఈ మేరకు మంగళవారం ఢిల్లీలో కేంద్ర మంత్రిని ఆయన కార్యాలయంలో కలిసి విజ్ఞప్తి చేశారు. డీపీఆర్‌ను పరిశీలించి ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వాలని కోరారు. అదేవిధంగా రాష్ట్రానికి సంబంధించిన పలు పెండింగ్ అంశాలు, పర్యావరణ అనుమతులు, అటవీ భూముల క్లియరెన్స్, రోడ్డు విస్తరణ ప్రాజెక్టులపై కేంద్ర 2లో..

## తండ్రి చనిపోయిన 19 ఏళ్లకు కారుణ్య నియామకం

- తిరస్కరించిన గత ప్రభుత్వాలు - స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్



తొలిఅడుగు, హైదరాబాద్ :
కారుణ్య నియామకం కోసం సుదీర్ఘ కాలంగా ఎదురుచూస్తున్న ఆమె, ఎట్టకేలకు సాధించింది. తండ్రి చనిపోయిన 19 ఏళ్ల తర్వాత ఆమెకు కారుణ్య నియామకం లభించింది. ఆమెకు హోం శాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా నియామక ఉత్తర్వులు ఇచ్చి ఆ కుటుంబంలో సంతోషం నింపారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. వరంగల్‌కు చెందిన భీమ్ సింగ్, పోలీసు 2లో..

పాక్ ఆర్మీ పోస్టులపై

## విరుచుకుపడిన భారత్




తొలిఅడుగు, న్యూఢిల్లీ : జమ్మూ: 'ఆపరేషన్ సిందూర్'లో భాగంగా పాకిస్థాన్ భూభాగంలోకి భారత బలగాలు చొచ్చుకెళ్లి ఉగ్రవాద శిబిరాలపై ఏవిధంగా విరుచుకుపడ్డాయో వివరించే కొత్త వీడియోను సరిహద్దు భద్రతా దళం విడుదల 2లో..

## పద్మశ్రీ అవార్డు అందుకున్న.. మందకృష్ణ మాదిగ



2లో..

తొలిఅడుగు, డెస్క్ : ఢిల్లీలో పద్మ పురస్కారాల రెండో విడత ప్రదానోత్సవం రాష్ట్రపతి భవన్ లో మంగళవారం సాయంత్రం ఘనంగా జరిగింది. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము



నిరుద్యోగులకు శుభవార్త

## తెలిపిన మంత్రి సీతక్క

తొలిఅడుగు, హైదరాబాద్ : తెలంగాణలోని నిరుద్యోగులకు మంత్రి సీతక్క శుభవార్త తెలిపారు. ఉపాధి అవకాశల కల్పన కోసం రాజీవ్ యువ వికాసం ద్వారా జూన్ 2న లబ్దిదారులకు మంజూరు పత్రాలు అందజేయనున్నామని వెల్లడించారు. రూ. లక్ష లోపు యునిట్లకు మొదటి దశలో ప్రొసిడింగ్స్ ఇవ్వాలని ప్రభుత్వ నిర్ణయించినట్లు 2లో..

## 29న ఉద్యోగుల సమస్యలపై చర్చిస్తాం

- రూ.11 వేల కోట్ల బకాయిలు చెల్లిస్తామన్నారు
- భట్టితో సమావేశం తర్వాత ఉద్యోగుల జేఏసీ వెల్లడి



తొలిఅడుగు, హైదరాబాద్ : ఉద్యోగుల సమస్యలపై ఈ నెల 29న సమావేశాన్ని నిర్వహిస్తామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై రెవెన్యూ శాఖ ముఖ్యకార్యదర్శి నవీన్ మిత్తల్, పంచాయత్‌రాజ్ కార్యదర్శి లోకేశ్‌కుమార్, ట్రాన్స్‌కో సీఎండీ కృష్ణభాస్కర్‌లతో ప్రభుత్వం సబ్-కమిటీని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే..! ఉద్యోగులు లేవనెత్తిన సమస్యల గురించి సబ్-కమిటీ అధికారులు మంగళవారం ప్రజాభవన్‌లో డిప్యూటీ సీఎంకు వివరించారు. 29న సబ్-కమిటీ సమావేశంలో ఉద్యోగ సంఘాలు లేవనెత్తిన అంశాలు, వాటి పరిష్కారంపై చర్చిస్తామని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం తెలిపారు. కాగా.. భట్టితో భేటీ తర్వాత ఉద్యోగుల జేఏసీ చైర్మన్ జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు విలేకరులతో మాట్లాడారు. 2లో..

# భారతీయ విద్యార్థులకు అమెరికా ఎంబసీ హెచ్చరిక

మొదటిపేజీ తరువాయి
పాటించాలని, లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని స్పష్టం చేసింది. తరగతులకు సరిగా హాజరుకాకపోవడం, చదువుతున్న విద్యాసంస్థకు సమాచారం ఇవ్వకుండా కోర్సు నుంచి వైదొలగడం వంటి చర్యలకు పాల్పడితే విద్యార్థుల వీసాలను రద్దు చేస్తామని మంగళవారం హెచ్చరించింది. అంతేకాకుండా, అలాంటి విద్యార్థులు భవిష్యత్తులో అమెరికా వీసాలు పొందే అర్హతను కూడా కోల్పోయే ప్రమాదం ఉందని భారత్‌లోని అమెరికా రాయబార కార్యాలయం పేర్కొంది. “మీరు చదువు మధ్యలో మానేసినా, తరగతులకు హాజరుకాకపోయినా, లేదా మీ విద్యాసంస్థకు తెలియజేయకుండా మీ స్టడీ ప్రోగ్రామ్ నుంచి నిష్క్రమించినా, మీ స్టూడెంట్ వీసా రద్దు చేయవచ్చు. భవిష్యత్తులో అమెరికా వీసాలకు మీరు అనర్హులు కావచ్చు. ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు ఎల్లప్పుడూ మీ వీసా షరతులకు కట్టుబడి ఉండండి, మీ స్టూడెంట్ స్టేటస్‌ను కాపాడుకోండి” అని యూఎస్ ఎంబసీ తన ‘ఎక్స్’ ఖాతాలో పోస్ట్ చేసింది. ఈ హెచ్చరికల నేపథ్యంలో, అసోసియేటెడ్ ప్రెస్ నివేదిక ప్రకారం, ఇటీవల 4,700 మందికి పైగా అంతర్జాతీయ విద్యార్థుల స్టడీ పర్మిట్లను ఎలాంటి ముందస్తు సమాచారం గానీ, సరైన వివరణ గానీ లేకుండా అమెరికా రద్దు చేసింది. అక్రమ వలసదారులు, విదేశీ జాతీయులపై కఠిన వైఖరిలో భాగంగానే ఈ చర్యలు ఉన్నట్లు అసోసియేటెడ్ ప్రెస్ పేర్కొంది.

# అశాంతి సృష్టిస్తే మౌనంగా ఉండబోం

మొదటిపేజీ తరువాయి
దేశం ఉగ్రవాద సమస్యను ఎదుర్కొంటోందని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు రోజుల గుజరాత్ పర్యటనలో భాగంగా మంగళవారం నాడు పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన అనంతరం నిర్వహించిన సభలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ‘ఆపరేషన్ సిందూర్’ గురించి కూడా ప్రస్తావించారు. “ఉగ్రవాదాన్ని పాకిస్థాన్ ఒక యుద్ధ తంత్రంగా మార్చుకుంది. దీనిని భారత్ సమర్థవంతంగా ఎదుర్కొంటోంది. పాకిస్థాన్‌లో ఉగ్రవాదుల అంత్యక్రియలకు ఆ దేశ ప్రభుత్వ అధికారులు హాజరై, ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించారు. వారి సైన్యం కూడా ఉగ్రవాదులకు సెల్యూట్ చేసింది. ఇది ఉగ్రవాదం కేవలం పరోక్ష యుద్ధం కాదని, పాకిస్థాన్ అనుసరిస్తున్న యుద్ధ వ్యూహమని స్పష్టం చేస్తోంది. దీనికి తగిన రీతిలోనే భారత్ స్పందిస్తుంది” అని మోదీ అన్నారు. తాము శాంతినే కోరుకుంటామని, ఇతరులు కూడా శాంతియుతంగా ఉండాలనే ఆకాంక్షిస్తామని, అయితే పరోక్ష యుద్ధంతో తమ సహనాన్ని పరీక్షిస్తే మాత్రం ఉపేక్షించేది లేదని తేల్చిచెప్పారు. 1947 నాటి దేశ విభజనను ప్రస్తావిస్తూ, “1947లో దేశం రెండుగా చీలిన రోజే, కశ్మీర్‌లో తొలి ఉగ్రదాడి జరిగింది. సాయుధ ముఠాల సాయంతో పాకిస్థాన్ కశ్మీర్‌లోని కొంత భాగాన్ని ఆక్రమించుకుంది. ఆనాడు ఉగ్రవాదులను ఏరివేసి, ఆక్రమిత కశ్మీర్‌ను తిరిగి స్వాధీనం చేసుకోవాలని సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ ఇచ్చిన సలహాను పాటించి ఉంటే, దేశంలో ఈ ఉగ్రదాడుల పరంపర కొనసాగేది కాదు. కానీ అప్పటి ప్రభుత్వ పెద్దలు ఆ సూచనను పట్టించుకోలేదు” అని ప్రధాని విమర్శించారు. అప్పటి నుంచి పర్యాటకులు, యాత్రికులు, సామాన్య పౌరులే లక్ష్యంగా దాడులు జరుగుతున్నాయని, ఇటీవల పహల్గామ్‌లో జరిగిన ఘటనే దీనికి నిదర్శనమని అన్నారు.

# పాక్ ఆర్మీ పోస్టులపై విరుచుకుపడిన భారత్




చేసింది. మంగళవారంనాడిక్కడ జమ్మూ బీఎస్ఎఫ్ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఈ వీడియోను అధికారులు విడుదల చేశారు. సాయుధ బలగాలు పాకిస్థాన్‌లోని 2.2 కిలోమీటర్ల లోపలకు చొచ్చుకుపోయి ఉగ్రవాద శిబిరాలపై విరుచుకుపడటం, అత్యంత శక్తివంతంగా ఈ దాడులు జరగడంతో పాకిస్థాన్ రేంజర్లు కకావికలై పరుగులు తీయడం ఈ వీడియోలో కనిపిస్తోంది. ఉగ్రవాద స్థావరాలను నేలమట్టం చేయడంతో పాటు సరిహద్దుల వెంబడి పాకిస్థాన్ ఆర్మీ పోస్టులను విధ్వంసం చేయడం కూడా వీడియోలో ఉంది.

పాకిస్థాన్ క్రాస్-బోర్డర్ షెల్లింగ్‌ను సమర్ధవంతంగా తాము తిప్పికొట్టినట్టు బీఎస్ఎస్ అధికారులు తెలిపారు. మే 9,10 తేదీల్లో కూడా ఎల్ఓసీ వెంబడి ఉగ్రస్థావరాలపై దాడులకు ప్లాన్ చేశామని జమ్మూ ఫ్రాంటియర్ బీఎస్ఎఫ్ ఐజీ శశాంక్ ఆనంద్ తెలిపారు. పాకిస్థాన్ క్రాస్ బోర్డర్ ఫైరింగ్ జరపడంతో ముందుగానే సన్నద్ధంగా ఉన్న తమ బలగాలు అనేక పాక్ పోస్టులపై విరుచుకుపడి భారీగా నష్టపరిచాయని, ఈ దాడుల్లో తమకెలాంటి నష్టం జరగలేదని చెప్పారు. ఆపరేషన్‌లో భాగంగా ఎల్ఓసీ సమీపంలోని లూనిలో లష్కరే తొయిబా ఉగ్రవాద శిబిరంపై మే 9-10వ తేదీల మధ్య రాత్రి పక్కా ప్లాన్‌తో దాడిచేశామని, ఈ ఉగ్రవాద శిబరం అంతర్జాతీయ సరిహద్దు నుంచి పాకిస్థాన్‌కు 3 కిలోమీటర్ల దూరంలో ఉందని వివరించారు.

# పద్మశ్రీ అవార్డు అందుకున్న..మందకృష్ణ మాదిగ



మొదటిపేజీ తరువాయి
పలు రంగాల్లో విశేష సేవలందించిన పలువురికి పురస్కారాలను ప్రదానం చేశారు.మందకృష్ణ మాదిగ.. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకుడిగా,దళితుల హక్కుల కోసం, మాదిగ సామాజిక వర్గం ఉద్యమానికి చేసిన కృషికి పద్మశ్రీ అవార్డు పొందారు.2025 పద్మ అవార్డుల్లో మొత్తం 139 మందికి అవార్డులు అందించారు.అందులో 7 మందికి పద్మ విభూషణ్, 19 మందికి పద్మభూషణ్, 113 మందికి పద్మశ్రీ అవార్డులు ఉన్నాయి. రిపబ్లిక్ డే సందర్భంగా జనవరి 25, 2025న ఈ అవార్డులు ప్రకటించిన సంగతి తెలిసిందే.

# ఉగ్రవాదం అనే ముల్లును తొలగించే తీరుతాం

మొదటిపేజీ తరువాయి
పటేల్ సలహాను పాటించి ఉండి ఉంటే, ఈ 75 ఏళ్ల ఉగ్రవాద చక్రం మనకు కనిపించేది కాదు’ అన్నారు. పాకిస్థాన్ ఇప్పటికీ ఉగ్రవాదాన్ని ఒక ‘పరోక్ష యుద్ధం’గా వినియోగించు కుంటోందని, కానీ అది నిజానికి ఒక వ్యూహాత్మకమైన యుద్ధమేనన్నారు ప్రధాని మోదీ.గ్ర స్థావరాలపై భారత దాడులు..ఇటీవలి కాలంలో జరిగిన భారత ఉగ్రవాద వ్యతిరేక చర్యల గురించి కూడా ప్రధాని వివరించారు. 22 నిమిషాల్లో భారత్ 9 పాకిస్థాన్ ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసింది. ఇది కెమెరాల ముందే జరిగింది. ఇక రుజువుల కోసం ఎవరిని అడగాల్సిన అవసరం లేదు. శవపేటికలపై పాక్ జెండాలు పెట్టి, వారికి సెల్యూట్ చేయడం ద్వారా, వారు ఉగ్రవాదాన్ని తమ అధికారిక విధానంగా చెప్పుకున్నారు. ఈ వ్యాఖ్యల ద్వారా దేశ భద్రతపై మౌనంగా ఉండకుండా, ధైర్యంగా ఎదుర్కొంటామని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.

# అనుమతులివ్వండి

మొదటిపేజీ తరువాయి
ప్రభుత్వం సహకరించాల్సిన అంశాలపై మాట్లాడారు. సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలంలోని గౌరవెల్లి ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వాలని విన్నవించారు. మంత్రి వెంట తెలంగాణ అడ్వకేట్ ఆన్ రికార్డ్ (ఏవోఆర్) శ్రవణ్ కుమార్ ఉన్నారు.

## 29న ఉద్యోగుల సమస్యలపై చర్చిస్తాం

మొదటిపేజీ తరువాయి
“ఉద్యోగులకు రూ.11 వేల కోట్ల బకాయిలు చెల్లిస్తామని ఉప ముఖ్యమంత్రి ఇచ్చారు. ఆరోగ్య పథకం(ఈహెచ్ఎస)ను ప్రకటిస్తామన్నారు. ఐదు డీఏలలో ఒకటి లేదా రెండింటిని అందజేస్తామని చెప్పారు” అని వివరించారు. జూన్ 2న సీఎం రేవంత్‌రెడ్డి ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై ప్రకటన చేస్తారని వెల్లడించారు. కాగా, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాలను అంబరాన్నంటేలా నిర్వహించాలని, అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని డిప్యూటీ సీఎం భట్టి సంబంధిత అధికారులను ఆదేశించారు. సచివాలయంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు.

## తండ్రి చనిపోయిన 19 ఏళ్లకు కారుణ్య నియామకం

మొదటిపేజీ తరువాయి


శాఖలో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తూ 1996 సెప్టెంబరు 24న మృతిచెందారు. కారుణ్య నియామకం కోసం ఆయన కూతురు రాజశ్రీ దరఖాస్తు చేసుకుంది. వివిధ సాంకేతిక కారణాలు చూపిస్తూ గత ప్రభుత్వాలు ఆమెకు ఉద్యోగం ఇవ్వడానికి నిరాకరించాయి. కారుణ్య నియామకానికి సంబంధించి రాజశ్రీ ఎన్నోసార్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినా ఫలితం లేకపోయింది. విషయం తెలుసుకున్న వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు పరిస్థితిని సీఎం దృష్టికి తీసుకెళ్లారు. మానవతా దృక్పథంతో స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి నిబంధనలు సడలించైనా ఉద్యోగం ఇవ్వాలని సీఎంవో అధికారులకు ఆదేశించారు. సీఎం ఆదేశాల మేరకు అధికారులు హోంశాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా రాజశ్రీని నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. కారుణ్య నియామకం కల్పించినందుకు రాజశ్రీ తన కుటుంబంతో కలిసి వచ్చి సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపింది.

## నిరుద్యోగులకు శుభవార్త తెలిపిన మంత్రి సీతక్క

మొదటిపేజీ తరువాయి


తెలిపారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సం సందర్భంగా రేవంత్ ప్రభుత్వం ఎంపికైన లబ్దిదారులకు మంజూరు పత్రాలను అందించనున్నట్లు ప్రకటించారు. నిరుద్యోగ యువతకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ప్రభుత్వం తమదని మంత్రి సీతక్క పేర్కొన్నారు. ఒక వైపు ప్రభుత్వ ఉద్యోగాలను కల్పిస్తూనే.. మరో వైపు స్వయం ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నామన్నారు. మొదటి విడతలో రూ. లక్ష లోపు యునిట్లకు ప్రొసిడింగ్స్ ఇవ్వాలని ప్రభుత్వ నిర్ణయించిందని, దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగులంతా రాజీవ్ యువ వికాసాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సీతక్క సూచించారు. నిరుద్యోగుల పాలిట వరంగా రాజీవ్ యువ వికాసం నిలుస్తోందని, బడుగు బలహీన వర్గాలు, పేద యవత జీవితాల్లో రాజీవ్ యువ వికాసం వెలుగులు నింపనుందని వ్యాఖ్యానించారు.

# ప్రజల జీవితం వికసిస్తుంది

తొలిఅడుగు, న్యూఢిల్లీ : ‘ఒకే దేశం-ఒకే ఎన్నిక’ ద్వారా రాష్ట్ర ప్రజల జీవనం తామర పూవులా వికసిస్తుందని బీజేపీ సీనియర్ నేత తమిళిసై సౌందర్‌రాజన్ వ్యాఖ్యానించారు. తిరువొత్తియూర్‌లో ఇక్కడ జరిగిన ‘ఒకే దేశం-ఒకే ఎన్నిక’ అనే అంశం సదస్సులో తమిళిసై మాట్లాడుతూ... ఒకే దేశం-ఒకే ఎన్నిక పేరుతో రాష్ట్ర ప్రభుత్వాలను బర్తరఫ్ చేస్తే ఏం చేయాలంటూ కొందరు స్వార్ధపూరిత రాజకీయ నేతలు ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని ఆరోపించారు. తరచూ పిల్లలకు జన్మనిస్తుంటే తల్లి ఆరోగ్యం దెబ్బతింటుందని, అలాగే తరచూ ఎన్నికలు వస్తుంటే దేశం ఆర్థికంగా నష్టపోతుందన్నారు. ఒకే దేశం ఒకే ఎన్నిక రాష్ట్రాభివృద్ధితో పాటు రాష్ట్ర ప్రజల జీవనం కూడా అభివృద్ధి చెందుతోందని, ఈ విధానానికి ప్రజలందరూ మద్దతు ఇవ్వాలని తమిళిసై విజ్ఞప్తి చేశారు. తమిళిసై నేతృత్వం వహించిన ఈ సదస్సులో ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో పాటు ఏపీ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, బీజేపీ తమిళనాడు అధ్యక్షుడు నయినార్ నాగేంద్రన్, జాతీయ కార్యదర్శులు అనిల్ ఆంటొనీ, అరవింద్ మేనన్,, తమిళనాడు-కర్నాటక కో ఇన్‌చార్జ్ పొంగులేటి సుధాకర్‌రెడ్డి, సీనియర్ నేతలు కేఎస్ రాధాకృష్ణన్, ఎం.చక్రవర్తి,



అర్జునమూర్తి, అమర్ ప్రసాద్ రెడ్డి తదితరులు కూడా పాల్గొన్నారు.

# రేవంత్ కుట్రలను చూస్తూ ఊరుకోం

- కేటీఆర్ పై కుట్రలను సాగనివ్వం రవీందర్ యాదవ్
- ఈడీ ఛార్జ్ షీట్ పై ప్రశ్నించినందుకే కేటీఆర్ కి నోటీసులు
- రాజకీయ వేధింపులకు పాల్పడుతున్న రేవంత్
- హైదరాబాద్ కు అంతర్జాతీయ గుర్తింపు తెచ్చింది కేటీఆరే
- భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ వెల్లడి



తొలిఅడుగు శేరిలింగంపల్లి : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కుట్రలను చూస్తూ ఊరుకోమని బీఆర్ఎస్ సీనియర్ నేత రవీందర్ యాదవ్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పై కావాలని కుట్రలు చేసి ఆయన ప్రతిష్టను దిగకార్చాలనుకోవడం మూర?త్వమన్నారు. అంతర్జాతీయ స్థాయిలో గొప్ప గుర్తింపు ఉందన్నారు. ఈడీ చార్జిషీటుపై ప్రశ్నించిదునందుకు కావాలనే కుట్రలు చేయడం సిగ్గు చేటన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై భారాస సీనియర్ నేత, శేరిలింగంపల్లి యువనాయకుడు రవీందర్ యాదవ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని కుట్ర పూరితంగా ఇబ్బందులు పెట్టే ప్రయత్నాలను చేస్తుందని విమర్శించారు. ఫార్ములా ఈ కేసుతో వేధింపులకు దిగుతున్నారన్నారు. హైదరాబాద్ ను అంతర్జాతీయ నగరంగా తీర్చిదిద్దిన ఘనత మాజీ మంత్రి కేటీఆర్ దే అన్నారు. రాజకీయ వేధింపుల్లో భాగంగానే నోటీసులు ఇచ్చారని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం కరెక్ట్ కాదన్నారు. ఈడీలో రేవంత్ రెడ్డి పేరు ఉందని, రాజీనామా చేయాలని ప్రతిపక్ష పార్టీ నేతగా ఉన్న కేటీఆర్ ప్రశ్నించారన్నారు. దాన్ని జీర్ణించుకోలేకనే ఫార్ములా ఈ పేరుతో నోటీసులు ఇచ్చి అల్ప సంతోషానికి పాల్పడుతున్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డికి దమ్ముంటే ఈడీ ఛార్జ్ షీట్ పై సమాధానం చెప్పాలని రవీందర్ యాదవ్ డిమాండ్ చేశారు.

# వరద నీటిలో మునిగి వ్యక్తి మృతి!



తొలిఅడుగు ఓ వ్యక్తి వర్షం నీటిలో మునిగి మృతి చెందిన ఘటన సూరారం కాలనీలో జరిగింది. స్థానికుల వివరాల ప్రకారం.. కుత్బుల్లాపూర్ నియోజక వర్గం సుభాష్ నగర్ డివిజన్ సూరారం కాలనీకి చెందిన పద్మారావు (40) తల్లి కృష్ణవేణితో నివాసముంటున్నాడు. మంగళవారం సాయంత్రం వర్షం కురవడంతో ఇంట్లో తన గదిలో పద్మారావు పడుకోగా ఇల్లు లోతట్టు ప్రాంతంలో ఉండటంతో గదిలోకి వాన నీళ్లు వచ్చి చేరాయి. గమనించిన తల్లి పద్మారావును లేపేందుకు ప్రయత్నించగా స్పందించక పోవడంతో వర్షంలోనే మునిగిపోయాడు. అంబులెన్స్ కు ఫోన్ చేయగా సిబ్బంది పరీక్షించి అప్పటికే పద్మారావు మృతి చెందినట్లు తెలిపారు. సీఐ భరత్ కుమార్ ను వివరణ కోరగా పద్మారావు నీట మునిగి మరణించినట్లు తెలిపారు.

# ముహూర్తం ఫిక్స్..
# మూడురోజులు యాగం మూడవరోజు ప్రతిష్ట



తొలిఅడుగు గుమ్మడిదల : గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని బొంతపల్లి గ్రామంలో పురాతన ఆలయాలను పునరుద్ధరణ కోసం వేసిన బొంతపల్లి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ ఎల్లమ్మ, శ్రీ పోచమ్మ, శ్రీ చిత్తారమ్మ, గ్రామ దేవతల ఆలయాలను పునర్నిర్మానించడం జరిగింది. ఈ ఆలయాలు మహిమగల గ్రామ దేవతలు పూజించడం గ్రామ సాంప్రదాయంగా ప్రతి ఆషాడ మాసంలో బోనాల పండుగ సంప్రదాయాల పద్ధతుల్లో అంగరంగ వైభవంగా జరుపుకోవాలని అత్యంత వేగంగా పునర్నిర్మాణ పనులను గ్రామ దేవాలయాల కమిటీ యుద్ధ ప్రాతిపదికన చేపట్టింది. ఆరు నెలల్లో మూడు ఆలయాలతో పాటు నాగదేవతల ప్రతిష్ట కూడా ఈనెల 31 నుండి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు ఆలేటి శ్రీనివాస్ రెడ్డి,సురభి నాగేందర్ గౌడ్, సర్ది విజయభాస్కర్ రెడ్డి,పొన్నబోఇన లక్ష్మీనారాయణ గ్రామ దేవాలయాల కమిటీ అధ్యక్షుడు కావలి శంకర్, ఉపాధ్యక్షులు గారెల మల్లేష్ ,అశోక్ గౌడ్, కమ్మరి రాజు, విష్ణువర్ధన్ ,చాకలి రాములు ఈరోజు ఉదయం 10 గంటలకు విగ్రహాల ప్రతిష్ట మహోత్సవ ఆహ్వాన పత్రికను విడుదల చేయడం జరిగింది 31 వ తారీకు గణపతి హెూమం తో మొదలుకొని 02/06/ 2025 సోమవారం జేష్ఠ శుద్ధ సప్తమి ఉదయం 8 గంటల ఆరు నిమిషాలకు విగ్రహా ప్రతిష్ట ఆలయ శిఖర ప్రతిష్ట బలిపూర్ణహృతి అనంతరం తీర్థ ప్రసాదాల వితరణ మరియు అన్నదాన కార్యక్రమాలు ఉన్నట్టుగా దేవాలయ కమిటీ తెలియజేశారు ఈ కార్యక్రమంలో బొంతపల్లి గ్రామ దేవాలయ కమిటీ తోపాటు గ్రామ పెద్దలు సుంకర శంకర్, హరికృష్ణ, చక్రపాణి, పొన్నబోయిన వేణు, ఉప్పరి శేఖర్ ఉప్పరి ఎల్లం తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లపై శబ్ద కాలుష్యం అరికట్టాలని పోలీసులకు వినతి

- మైనర్ లు వాహనాలు నడపకుండా చూడాలి - కాంగ్రెస్ నాయకుడు గుండ్ల మహేందర్ రెడ్డి




తొలిఅడుగు బొల్లారం : రోడ్లపై వాహనాల శబ్ద కాలుష్యం అరికట్టాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గుండ్ల మహేందర్ రెడ్డి మంగళవారం పోలీసులకు వినతి అందించారు. ట్రాఫిక్ పర్యవేక్షణ చేస్తున్న అధికారులు దీనిపై దృష్టి పెట్టాలని, ముఖ్యంగా మైనర్ పిల్లలు వాహనాలు నడుపకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. బైక్ ల ద్వారా వస్తున్న పెద్ద పెద్ద శబ్దాలను గుర్తించి బైక్ లను సీజ్ చేయాలని ఆయన ఆ విజ్ఞప్తి లో కోరారు. మహిళలు జనాలున్న చోటే పెద్ద పెద్ద శబ్దాలు చేస్తున్నారని, బొల్లారం లో బైక్ ల కారణంగా శబ్ద కాలుష్యం రోజురోజుకూ పెరుగుతుందని అందులో పేర్కొన్నారు. బైకులను నడిపే యువకులు , ఒకే బైక్ పై ముగ్గురు, నలుగురు వెళ్తూ పటాకులు పేల్చినట్టుగా పెద్ద శబ్దాలు చేస్తూ ఉన్నారని ఇలాంటి వ్యక్తులకు పోలీస్ కౌన్సిలింగ్ ఇవ్వాల్సిన అవసరం ఉందని. అసలు బైక్ నుండి ఎక్కువ శబ్దాలు, పటాకుల మాదిరిగా శబ్దాలు ఎలా వస్తున్నాయో గుర్తించాలని, సైలెన్సర్ లో పేలినట్టుగా బైకులు నడుపుతూ రాత్రిపూట వెళు తున్నారు. ఈ శబ్ద కాలుష్యం చేస్తున్న యువకులను, మైనర్ పిల్లలు నడుపుతున్న వాహనాలు గుర్తించి పోలీసులు అదుపులోకి తీసుకొని వారి వారి తల్లిదండ్రులని పిలిపించి మాట్లాడాలని కౌన్సిలింగ్ ఇవ్వాలన్నారు. బైకులు సీజ్ చేయాలని ఆయన పోలీసులను కోరారు.

# అతివలకు అండగా..



- మహిళల ఆరోగ్యానికి కేసీఆర్ పెద్దపీట
- ఆరోగ్య మహిళా కార్యక్రమానికి శ్రీకారం
- న్యూట్రిషన్ కిట్, కేసీఆర్ కిట్ అమలు
- ప్రతి మంగళవారం ఉచితంగా పరీక్షలు
- నేడు ప్రపంచ మహిళల ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం

తొలిఅడుగు : ఆమె..నిద్ర లేచింది మొదలు రాత్రి పడుకునేవరకు నిత్యం ఇంటి పనుల్లో మునిగిపోతుంది. కుటుంబ ఆరోగ్యమే తన లక్ష్యంగా పనిచేస్తుంది. కుటుంబం బాగు కోసం తన ఆరోగ్యాన్ని కూడా లెక్క చేయదు. అలాంటి మహిళ నేడు రక్తహీనత, వివిధ రకాల క్యాన్సర్ రోగాలు, థైరాయిడ్ వంటి సమస్యలతో బాధపడుతుంది. నేటికి ఎంతో మంది తల్లులు ఈ తరహా అనారోగ్య సమస్యలతో బయటికి చెప్పుకోలేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి మహిళా ఆరోగ్యవంతంగా ఉండాలనే లక్ష్యంతో ప్రతి ఏడాది మే 28న 'ప్రపంచ మహిళల ఆరోగ్య దినోత్సవాన్ని' ప్రభుత్వాలు నిర్వహిస్తున్నాయి. బీఆర్ఎస్ పాలనలో మహిళలకు అన్ని రంగాల్లో పెద్దపీట వేసిన కేసీఆర్ మహిళల ఆరోగ్యం విషయంలో ప్రత్యేక చొరవ తీసుకున్నారు. గర్భిణులకు న్యూట్రీషన్ కిట్, ప్రభుత్వాసుపత్రుల్లో సాధారణ ప్రసవాలైన వారికి కేసీఆర్ కిట్, తల్లిబిడ్డలను ఇంటికి క్షేమంగా చేర్చే అమ్మఒడి వాహనాలు వంటి పథకాలన్నీ కేసీఆర్ అమలు చేసినవే. మహిళల ఆరోగ్యమే ధ్యేయంగా బీఆర్ఎస్ సర్కారు 2023లో ఆరోగ్య మహిళా కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా జిల్లాలోని యూపీహెచ్‌సీలు, బస్తీ దవాఖానల్లో ప్రతి మంగళవారం ఆరోగ్య మహిళా కార్యక్రమం నిర్వహిస్తున్నారు. మూత్రనాళాల ఇన్ఫెక్షన్, గర్భాశయ వ్యాధులు, లైంగిక మార్గంలో సంక్రమించే వ్యాధులు, మోనోపాజ్, థైరాయిడ్, మూడు రకాల (ఓరల్, బ్రెస్ట్, సర్వికల్)క్యాన్సర్ వ్యాధి, రక్తహీనత, బీపీ, షుగర్ వంటి సమస్యలతో బాధపడేవారికి ఉచితంగా చికిత్సనందిస్తున్నారు. రోగం ముదిరినట్లు తెలిస్తే వారిని వెంటనే గాంధీ, ఉస్మానియా, కింగ్ కోటి ఆసుపత్రులకు రిఫర్ చేస్తుండటం గమనార్హం. హైదరాబాద్‌లో నుంచి నేటివరకు వివిధ సమస్యలతో 3,32,506 మంది మహిళలు యూపీహెచ్‌సీలు, బస్తీ దావఖానల్లో చేరి పరీక్షలు చేయించుకున్నారు. జిల్లాలోని 53 యూపీహెచ్‌సీలు, 35 బస్తీ దావఖానల్లో ఈ కార్యక్రమం క్రమం తప్పకుండా ప్రతి మంగళవారం నిర్వహిస్తున్నారు. ఒక్కో సెంటర్‌కు ప్రతినెలా 60 మంది వరకు మహిళలు వైద్య పరీక్షలు చేయించుకుంటున్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో రూ.వేలల్లో ఖర్చు అయ్యే ఈ పరీక్షలను యూపీహెచ్‌సీలు, బస్తీ దావఖానల్లో ఉచితంగానే చేస్తున్నారు.

సత్ఫలితాలిస్తున్న ఆరోగ్య మహిళ..

జిల్లాలో ఆరోగ్య మహిళా కార్యక్రమం మంచి ఫలితాలనిస్తుంది. ఆశాలు, ఏఎన్ఎంలు, మెడికల్ అధికారులు బాధితులను గుర్తించి పరీక్షలు నిర్వహించడంలో కీలక భూమిక పోషిస్తున్నారు. రోగాన్ని ముందుగానే గుర్తించి వైద్యమందించడంలో పురోగతిలో ఉన్నాం.

# సుపరిపాలనకు స్ఫూర్తి అహల్యబాయి జీవితం.

- కులవృత్తులను, చేతివృత్తులను ప్రోత్సహించారు.
- అహల్యబాయి జయంతి ఉత్సవాలు కమిటీ జిల్లా కన్వీనర్ మర్రిపెల్లి సత్యమ్..



తొలిఅడుగు, ధర్మపురి, మే 27 : పెగడపెల్లి:పుణ్యశ్లోక, రాజమాత రాణి అహల్యాబాయి హెూల్కర్ గారి 28 ఏళ్ల పరిపాలన కాలం స్వర్ణయుగం లాంటిదని అన్నివర్గాల ప్రజలకు అందుబాటులో ఉన్న కులవృత్తులను చేసుకోవడానికి అన్ని రకాలుగా ప్రోత్సాహకాలు ఇచ్చి కులవృత్తులను, చేతి వృత్తులను ప్రోత్సహించిందని అహల్యాబాయి హెూల్కర్ జన్మదిన వేడుకల కమిటీ జిల్లా కన్వీనర్ బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ పేర్కొన్నారు. బతికెపెల్లిలో చేనేత వస్త్రాలు తయారు చేస్తున్న కార్మికులను కలిసి వస్త్రాలు తయారుచేసే విధానాన్ని పరిశీలించారు. రెండు వందల డెబ్బై సంవత్సరాల క్రితమే రాణి అహల్యాబాయి తన ఏలుబడిలో ఉన్న రాజ్యంలోని మహేశ్వరం వద్ద వస్త్ర పరిశ్రమలను నెలకొల్పి చేనేత వృత్తిని ప్రోత్సహించినదని ఆకాలంలోనే బంగారు, వెండితో జరి, పట్టు చీరలు తయారుచేశారని ఆచీరలు మహేశ్వరం చీరలుగా ఎంతో ప్రాచుర్యం పొంది విదేశాలకు సైతం ఎగుమతి చేశారని అన్నారు.రాణి అహల్యాబాయి నిత్యం ప్రజాక్షేత్రంలో పర్యటించి రోజుకొక్క చేతివృత్తుల వారితో, కులవృత్తుల వారితో విడివిడిగా సమావేశమయి వారి సమస్యలకు పరిష్కారం చూపేవారని అంతేకాకుండ వారితో కుల, మత, వర్ణ, లింగ భేదం లేకుండా సహపంక్తి భోజనాలు కూడా చేసేవారని అందుకే ఆమెను రాజమాత అని పిలిచేవారని అన్నారు. ఎలాంటి నేలల్లో ఎలాంటి పంటలు వేయాలి రైతులకు ఎంతమేరకు రాయితీ ఇవ్వాలో అని నిర్ణయించి వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించిందని తెలిపారు. అహల్య బాయి గారియొక్క పాలనను స్పూర్తిగా తీసుకొని నేడు నరేంద్రమోదీ పరిపాలన కొనసాగిస్తున్నారని అందుకే చేతి వృత్తులను, కులవృత్తులను ప్రోత్సహించడానికి విశ్వకర్మ యోజన పథకం, ఆత్మ నిర్భర్ భారత్,మేక్ ఇండియా, మేడ్ ఇండియా, స్కిల్ ఇండియా ద్వారా పారిశ్రామిక రంగాన్ని ప్రోత్సహిస్తూ ప్రపంచ ఆర్థికవ్యవస్థలో 11వ స్థానంలో ఉన్న భారతదేశాన్ని 4వ స్థానానికి తీసుకువచ్చి అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని దేశంలో ప్రాథమిక రంగం అయిన వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహిస్తూ ఎరువులపై వేలకోట్లు రాయితీలు ఇచ్చి పెట్టుబడి సాయంగా ఏడాదికి ఎకరాకు కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా ఆరువేల రూపాయలు ఇచ్చి రైతును రాజును చేయాలనే దృఢ సంకల్పంతో అహల్యాబాయి,అంబెద్కర్ గార్ల ఆలోచనలకు అనుగుణంగా అంత్యోదయ అనే మూల సిద్ధాంతంతో నరేంద్రమోదీ పరిపాలన కొనసాగిస్తున్నారని అందుకే పదకొండేళ్ల పాలనలో 18వేల ఆదివాసీ గ్రామాలకు, తండాలకు ప్రాథమిక సౌకర్యాలు కల్పించారని అన్నారు.అనంతరం చేనేత కార్మికులకు సన్మానం చేశారు. ఈకార్యక్రమంలో కమిటీ సభ్యులు సాంబారి కళావతి, దురిశెట్టి మమత, బిజెపి మండల అధ్యక్షులు పల్లె మోహన్ రెడ్డి, మండల సీనియర్ నాయకులు గంగుల కొమురెల్లి, చింతకింది అనసూయ, తోడేటి గట్టయ్య, షేర్ అంజన్న,సంకిటి రవీందర్ రెడ్డి,వరద రాము, కడారి జనార్ధన్,పెంట నరేందర్, కొత్తూరి బాబు,తడగొండ అంజన్న, శ్రీనివాస్,మంద భీమయ్య,సాయిల్ల తిరుపతి, మన్నె రమేష్,కోట మల్లేష్, చింతకింది కిషోర్, కాకాల సతీష్,సునుగొవ్వుల కనికేష్ నేదరి సాయికృష్ణ, కన్నం పవన్ కుమార్, పాతోజి శ్రీరామ్, లేంకల లింగయ్య,ఐతరవేని అనిల్,నిఖిల్ గౌడ్, కమటం లక్ష్మణ్,పెద్ది బీరయ్య,పోరెడ్డి మల్లేష్,చేపూరి సురేష్, మార్గొండ రాజయ్య తదితరులు పాల్గొన్నారు..

# వెల్గటూర్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ

- విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలి
- సైబర్ నేరాల నివారణ పై ప్రజలకు అవగాహన కల్పించాలి.




తొలిఅడుగు, ధర్మపురి ప్రతినిధి:- మే 27 : వెల్గటూర్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసినా జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఈ సందర్భంగా ఎస్పీ స్టేషన్ పరిసరాలను పోలీస్ స్టేషన్ ఆవరణలో వాహనాల పార్కింగ్,5%ా% అమలు చేసిన తీరును, విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వారి యొక్క డ్యూటీ ల గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో 5%ా% విధానాన్ని పాటిస్తూ పరిశుభ్రంగా ఉండేటట్లు అదేవిధంగా ఫైల్స్, క్రమపద్ధతిలో నిర్దేశిత ప్రదేశాల్లో ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు. రికార్డ్ రూమ్, రైటర్ రూమ్ తదితర అన్ని విభాగాల ను తిరిగి క్షుణ్ణంగా పరిశీలించారు. విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి చూపుతూ, స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరుచూ సందర్శించాలన్నారు. పాత నేరస్థుల పై నిఘా ఉంచాలన్నారు. నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు, ప్రజలతో సత్సంబంధాలను మెరుగుపరచుకుంటూ ప్రజలకు యువతకు ప్రత్యేకంగా సైబర్ నేరగాళ్లపై వారు ప్రస్తుతం వినియోగిస్తున్న నూతన పద్ధతులపై వివరించి వారిలో చైతన్యాన్ని తీసుకురావాలని సూచించారు. తరుచూ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలన ఆక్సిడెంట్ జోన్ లుగా, బ్లాక్ స్పాట్స్ గా గుర్తించి, రోడ్డు ప్రమాదాల నివారణకై చర్యలు చేపట్టాలన్నారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24%ఞ%7 గస్తీ నిర్వహించాలని సూచించారు. ఎస్పీ గారి వెంట జగిత్యాల డీఎస్పీ రఘుచందర్, ఎస్ఐ లు సతీష్, ఉమా సాగర్ ఇతర పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# బీజేపీ మండల నూతన కార్యవర్గం




తొలి అడుగు, చిన్నకోడూరు, మే 27 : చిన్నకోడూర్ మండల అధ్యక్షులు సూరగోని శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్ ఆదేశాల మేరకు మండల నూతన కార్యవర్గ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.మండల ఉపాధ్యక్షులు:- సింగిరెడ్డి రాజిరెడ్డి, మడిపల్లి బాపయ్య, మాతంగి నాగరాజు, రెడ్డి మహేందర్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శులు బస్వారాజు మహేష్,అక్కి సంతోష్ మండల కార్యదర్శులు సలెంద్రి సంపత్ , కంపి పరశురాములు, మన్నే నాగరాజు, నరేందర్ మండల కార్యవర్గ సభ్యులు:- రవి,సంజీవ్,రాకేష్,పందుగ రామచంద్రం, పోచయ్య,ఆకుల శ్రీనివాస్,కంపి శంకర్ బాబు, లను నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు రామచంద్రం, సీనియర్ నాయకులు నిమ్మల శ్రీనివాస్, భూమేష్ గౌడ్, గార్లు తదితర బీజేపీ బీజేవైఎం నాయకులు పాల్గొనడం జరిగింది.


## బీఆర్ఎస్ సీనియర్ నాయకుని అంత్యక్రియల్లో పాల్గొన్న కొప్పుల స్నేహలత.



తొలిఅడుగు, ధర్మపురి మే 27 : ధర్మపురి పట్టణ వాస్తవ్యులు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అక్కెనపెల్లి సునీల్ గుండె పోటు తో మరణించాడుమ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి కొప్పుల ఈ శ్వర్ భార్య కొప్పుల స్నేహలత అంత్యక్రియల్లో పాల్గొన్నారు. కాగా సునీల్ చేసిన సేవలను ఆమె కొనియాడారు. వారి భౌతికకాయాన్ని సందర్శించి, నివాళులర్పించారు. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ గారి సతీమణి కొప్పుల స్నేహలత గారు,

## మూగ జీవాలకు సైతం సేవలందిస్తున్న కొలుముల దామోదర్ యాదవ్ ఎన్నారై కెనడా





తొలిఅడుగు, ధర్మారం, మే 27 : పెద్దపెల్లి జిల్లా, ధర్మారం మండల, బొమ్మరెడ్డిపల్లి గ్రామంలోని ఇటీవల గొర్రెలు మృతి చెందిన, కొమ్ము కనకయ్య, కొమ్ము రాజేశం,రేచవేని మల్లేశం,సమ్మెడే కొమురయ్య, దాడి నాగయ్య, అను గొర్రల కాపరులకు ఇటీవల గొర్రెలు మృతి చెందగా మిగిలిన గొర్రెలకు బలం టానిక్ ను కొలుముల దామోదర్ యాదవ్ కెనడా గారు నేటి రోజున పంపగా అట్టి మందులను గొర్రెల కాపరులకు అందజేసిన ఫౌండేషన్ ఇంచార్జ్ వేల్పుల నాగరాజు, పాల్గొన్నా బొమ్మరెడ్డి పల్లి సొసైటీ అధ్యక్షులు లింగయ్య, సంకరి నర్సింగం, ఆవుల కుమారస్వామి, ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## భూ కబ్జాలపై విచారణ చేపట్టిన అధికారులు



తొలిఅడుగు, హుజురాబాద్, మే 27 : కరీంనగర్ జిల్లా హుజురాబాద్ లోని గంగోని కుంట, చిలక వాగు గుండ్ల చెరువు కబ్జాలపై ఇరిగేషన్ అధికారులు మంగళవారం విచారణ చేపట్టారు. సర్వే నెంబర్ 24 77 లో 12 ఎకరాల 16 గుంటలు ఉండవలసిన గంగోని కుంట శిఖం భూమి ఆరు ఎకరాలు కూడా లేదని ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షులు సమ్మయ్య అధికారులకు వివరించారు. ఇరిగేషన్ ఏఈలు సునీత, ప్రీతి లు మోకపై విచారణ జరిపి పై అధికారులకు నివేదిక ఇస్తామని తెలిపారు. ఈ సందర్భంగా సమ్మయ్య మాట్లాడుతూ... సంబంధిత అధికారులు ఎవరికి వారు విచారణ జరిపి చేతులు దులుపుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత శాఖల అధికారులు మోకపై ఒకేసారి సర్వే చేసి కబ్జాకు గురైన భూములను కాపాడాలని, కబ్జా చేసిన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

# సంపాదకీయం

నటపరిపాలనా సార్వభౌముడు
నందమూరి తారక రాముడు

తెలుగువారు "అన్నగారు" అని అభిమానంతో, ప్రేమతో, ముద్దుగా పిలుచుకునే నందమూరి తారక రామారావు, అటు సినీరంగంలో అటు రాజకీయ రంగంలో మకుట రహిత మహారాజుగా ఖ్యాతిని ఆర్జించారు. తెలుగు, తమిళం, హిందీ భాషలలో కలిపి దాదాపు 400 చిత్రాలలో తన నటనా చాతుర్యాన్ని ప్రదర్శించారు. నటనకే పరిమితం కాక, పలు చిత్రాలను నిర్మించి, మరి ఎన్నింటికో దర్శకత్వం బాధ్యతలు చేపట్టారు. సినీ కళామతల్లి సేవలతో పాటు, ప్రజా సేవ కూడా చేయాలని నిర్ణయించుకొని, రాజకీయ పార్టీని స్థాపించి కేవలం తొమ్మిది మాసాల్లో నే ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీ ఏకచ్ఛత్రాధిపత్యానికి తెరదించి, హస్తానికి అధికారాన్ని గతం చేసి, తెలుగుదేశం పక్షాన హస్తగతం చేసుకున్నారు. మూడు విడతలు గా ఏడు సంవత్సరాల పాటు అవిభక్త ఆంధ్ర ప్రదేశ్ ముఖ్య మంత్రిగా పని చేశారు. పట్టుదలకు, క్రమశిక్షణకు మారుపేరుగా తెలుగు భాషకు, తెలుగు జాతికి, దేశవ్యాప్త గుర్తింపు తెచ్చిన బహుముఖ ప్రజ్ఞాశాలి, అఖిలాంధ్ర అందాల నటుడు నందమూరి తారక రాముడు. నాలుగు దశాబ్దాల సినీ ప్రస్థానంలో, పదమూడేళ్ల రాజకీయ జీవితంలో చిరస్మరణీయునిగా వెలుగొందారు ఆయన. ఎన్టీఆర్, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు"గా ఖ్యాతిగాంచారు. శ్రీరాముడు, శ్రీకృష్ణుడు, సుయోధనుడు రావణుని వంటి పౌరాణిక పాత్రల తో బాటు వైవిధ్య భరిత సాంఘిక, జానపద చిత్రాలలో విభిన్న పాత్రలను పోషించారు. సాటిలేని మేటిగా "చిత్రసీమ రారాజుగా భాసిల్లిన స్థితప్రజ్ఞులు రామారావు, 33 ఏళ్ల సినీ ప్రస్థానంలో, 13 చారిత్రక, 55 జానపద, 186 సాంఘిక, 44 పౌరాణిక చిత్రాలతో పాటు పలు తెలుగు, తమిళ చలన చిత్రాలలో విభిన్న పాత్రలకు జీవం పోశారు. 1982 మార్చి 29న తెలుగుదేశం పార్టీని స్థాపించి, కేవలం తొమ్మిది మాసాల కాల వ్యవధి లోనే, అప్పటి వరకు అప్రతిహతంగా కొనసాగిన కాంగ్రెస్ పాలనకు చరమగీతం పాడించి, ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనా పగ్గాలు చేత బుచ్చుకుని, ఎనిమి దేళ్ళు ముఖ్యమంత్రిగా, ప్రజల హృదయాలలో స్థిర స్థానం పొందారు. 1923 మే 27 న కృష్ణాజిల్లా పామూరు మండలం నిమ్మకూరులో లక్ష్మయ్య, వెంకట రామమ్మ దంపతులకు జన్మించి, తారక రాముని"గా నామాంకితులై, విజయవాడ మున్సిపల్ స్కూల్లో, తర్వాత ఎస్.ఆర్.ఆర్ కళాశాలలో చదివారు. "కవి సామ్రాట్" విశ్వనాథ సత్య నారాయణ తెలుగు భాష ఉపాధ్యాయునిగా రామారావుకు "ఆడ వేషం" వేసే అవకాశం కల్పిస్తే, మీసాలు తీయకనే నటించి, "మీసాల నాగమ్మ" పిలువ బడ్డారు. విద్యాభ్యాస సమయంలో ఆస్తి హరించుకు పోగా, కొద్ది రోజులు పాల వ్యాపారం, కిరాణా షాపు, ఒక ముద్రణాలయాన్ని నడిపారు. 1942 లో మేనరికంగా బసవ తారకంను వివాహ మాడారు. నాటి ప్రఖ్యాత నటులు "కొంగర జగ్గయ్య, రక్త కన్నీరు నాగభూషణం, కె.వి.ఎస్. ముక్కామల" లాంటి నటులతో "నేషనల్ ఆర్ట్ థియేటర్" నాటక సంస్థను స్థాపించారు. తర్వాత కాలంలో సదరు సంస్థ కొన్ని చిత్రాలు కూడా తీసింది. జయకృష్ణ, సాయికృష్ణ, హరికృష్ణ మోహన కృష్ణ, బాలకృష్ణ, రామకృష్ణ, జయశంకర్ కృష్ణ, కుమారులు కాగా, పురంధరేశ్వరి, భువనేశ్వరి, ఉమా మహేశ్వరి కూతుళ్ళు కలిగారు. 1947 లో పట్టభద్రులై మద్రాసు సర్వీస్ కమిషన్ పరీక్షలు రాసి 1100 మందికి, ఏడుగురిలో ఎంపికై సబ్ రిజిస్ట్రార్ ఉద్యోగం పొంది, తన కార్యక్షేత్రం సినీ రంగంగా ఎంచి, ఉద్యోగాన్ని వదిలారు. ప్రముఖ సినీ నిర్మాత బి.ఎ.సుబ్బారావు రామారావును మద్రాసు పిలిపించి, "పల్లెటూరి పిల్ల" చిత్రంలో కథానాయకుడి పాత్రను 116 రూపాయల పారితోషకం అందించారు. అయితే 1949 లో విడుదలైన "మన దేశం" ఎన్టీఆర్ కెమెరా ముందు నిలిచిన తొలి చిత్రం అయింది. తర్వాత దర్శకుడు యోగానంద్ కలిసి మద్రాసులో చిన్న గదికి మకాం మార్చారు. 1951లో నటించిన, నాటికీ నేటికీ తెలుగు ప్రజల హృదయాలలో నిలిచిన పాతాళభైరవి" చిత్రం. 10 కేంద్రాలలో శత దినోత్సవాలు జరుపుకుంది. 1956 లో 'మాయాబజార్' చిత్రానికి ఎన్టీఆర్ తీసుకున్న 7500 రూపాయల పారితోషికం నాడు అత్యధికం. తర్వాత భూకైలాస్" "వెంకటేశ్వర మహత్యం" భారీ విజయాలు సాధించగా, "శ్రీమద్విరాటపర్వం"లో ఐదు పాత్రలు పోషించి ఔరా అనిపించు కున్నారు.1952 నుండి ఎన్టీఆర్ పారితోషికం లక్షల్లోకి చేరింది. "లవకుశ", "సీతారామ కళ్యాణం", "దాన వీర శూర కర్ణ", "నర్తనశాల", "విశ్వామిత్ర" లాంటి చిత్ర రాజాలు, ఆయన నటనకు కలికి తురాయిలుగా నిలిచాయి. "న భూతో న భవిష్యతి" అనిపిం చాయి. "అడవి రాముడు" "యమగోల" బాక్సాఫీసు విజయా లు సాధించాయి. చిత్ర సీమలో రారాజుగా ఉన్న ఎన్టీఆర్ "ప్రజా సేవ" వైపు తమ దృష్టిని మరల్చా రు. 1978లో రాష్ట్ర కాంగ్రెస్ లో కుమ్ములాటలు, ఐదేళ్ల లో 4గురు సీఎంలు మారడం, ఢిల్లీలో అధిష్టాన నిర్ణయానుసారం, సీఎంలు ఎన్నుకోబడిన సాంప్రదా యం, కాంగ్రెసు ప్రతిష్టను దిగజార్చడం జరిగింది. ఈ క్రమంలోనే 1982 మార్చి 21న హైదరాబాద్ కు చేరి, మార్చి 29 సాయంత్రం, రాజకీయ పార్టీని స్థాపించ నున్నట్లు ప్రకటించి, "తెలుగు దేశం" అని పేరు ఖాయం చేశారు. తన "చేవ్రోలెట్" కారునే "చైతన్య రథం"గా మార్పించి, దానిపై నలు మూలలా ఆంధ్రదేశ మంతటా పర్యటించి, ప్రచారం చేశారు. ఆంధ్రుల ఆత్మగౌరవ నినాదంతో, ప్రజల మనోభావాలను ప్రభావితం చేసి "ఢిల్లీలో తాకట్టు పెట్టిన ఆత్మగౌరవ పునరుద్ధరణ" పార్టీ లక్ష్యమని చాటి, ఎన్నికల బరిలో దిగి సర్వం తానే అయి, ప్రజాకర్షణతో, ఉద్వేగ భరితంగా, ఉద్రేక పూరితంగా ప్రసంగాలతో ప్రజా మద్దతు పొందారు. 1983 జనవరి 7న ప్రకటిత శాసన సభ ఫలితాలలో, 199 స్థానాలను సునాయాసంగా గెలుచుకొని, 97 ఏళ్ల కాంగ్రెస్ పాలనకు బ్రేక్ వేయ గలిగారు. టిడిపి వ్యవస్థాపక నేతలలో ఒకరైన నాదెండ్ల భాస్కర్ రావు, 1986 ఆగస్టు 16న, నాటి దేశ ప్రధాని ఇందిర, ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్ రాంలాల్ సహకారంతో, ఎన్టీఆర్ ను పదవీచ్యుతుని గావించి, అధికారం హస్తగతం చేసుకోగా, ప్రజాస్వామ్య పునరు ద్ధరణ ఉద్యమ ఫలితంగా, సెప్టెంబర్ 16న తెలుగుదేశం అధినేత ఎన్టీఆర్ తిరిగి ముఖ్య మంత్రి అయినారు. ఎన్టీఆర్ ఎందరో ప్రస్తుత ప్రజా ప్రతినిధులకు రాజకీయ జీవితా లను ప్రసాదించారు. విడి పోయిన తెలుగు రాష్ట్రాలకు సంబంధించి, ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి నారా బాబు నాయుడు, దివంగత ఎన్టీఆర్ మంత్రివర్గంలో పని చేసిన వారే కావడం విశేషం. 1985 జూన్ 1న శాసన మండలి రద్దు, హుస్సేన్ సాగర్ కట్టపై ప్రసిద్ధుల విగ్రహాల ఏర్పాట్లు, సినిమా థియేటర్లకు స్లాబ్ విధానం, 1989 లో మొత్తం మంత్రివర్గాన్ని ఏకపక్షంగా రద్దు పరచి, కొత్త మంత్రి మండలి ఏర్పాటు, నేషనల్ ఫ్రంట్ ఏర్పాటు లో కీలక పాత్ర, రెండు రూపాయల కిలో బియ్యం పథకం, సంపూర్ణ మద్య నిషేధం, స్త్రీలకు ఆస్తిలో వాటా 1991 నంద్యాలలో గౌరవ సూచకంగా, నాటి ప్రధాన మంత్రి పీవీ నరసింహారావుకు పోటీ పెట్టక పోవడం, 1989... 1994 మధ్య ప్రతిపక్ష పార్టీ నేతగా వ్యవహరించడం, 1993లో లక్ష్మీపార్వతిని వివాహ మాడటం, ఆమె సహచర్యం, తారకరాముని రాజకీయ ప్రస్థానంలో, ముఖ్యాతి ముఖ్య అంశాలుగా మిగిలాయి. ముప్పైమూడేళ్ళ తెర జీవితం లోను, పదమూడేళ్ళ రాజకీయ నాయకుడిగా వెలిగిన చిరస్మరణీ యుడు ఎన్టీఆర్ 1996 జనవరి 18న 73 సంవత్సరాల వయసులో గుండెపోటుతో మరణించారు.

# ఏన్ కౌంటర్లన్ని ప్రభుత్వ.. హత్యలే..!

- రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణ చౌరస్తాలో..!
- రాజకీయ పార్టీల ప్రజాసంఘాల పౌర హక్కుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన..!
- బిజెపి ప్రభుత్వం పై ఆగ్రహం వ్యక్తం చేసిన నాయకులు..!
- ఎన్ కౌంటర్ లో మృతి చెందిన మృతదేహాలను బంధువులకు ఇవ్వకపోవడం రాజ్యంగా విరుద్ధం. !
- అమిత్ షా మావోయిస్టులను అంతం చెయ్యడం నీ తరం కాదు..!
- ఆపరేషన్ కగర్ ను వెంటనే నిలిపివేయ్యాలి. !
- అదానీ అంబానీల కోసమే ఆపరేషన్ కగర్..
- పర్యావరణాన్ని కాపాడుకుందాం ఆదివాసులకు అండగా ఉందాం.!
- మావోయిస్టులను అంతం చేయడం కాదు.!
- ఈ దేశంలో పేదరికాన్ని అంతం చెయ్యండి..!
- చివరికి శవాలకు ఉన్న హక్కులను కూడా కాలరాశారు బీజేపీ పాలకులు.
- కేంద్ర ప్రభుత్వం తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన రాజకీయ పార్టీలు ప్రజాసంఘాల పౌర హక్కుల నేతలు..!



తొలి అడుగు, షాద్ నగర్, మే 27 : ప్రస్తుతం దేశంలో మావోయిస్టుల పై చేస్తున్న ఎన్ కౌంటర్లన్నీ ప్రభుత్వ హత్య లేనని పలు రాజకీయ పార్టీలు ప్రజాసంఘాల పౌర హక్కుల సంఘాల నేతలు కేంద్ర ప్రభుత్వం తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం ముందు రాజకీయ పార్టీలు ప్రజాసంఘాలు పౌర హక్కుల ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి ప్లక్ కార్డులు చేతబట్టి నిరసనకు దిగారు ఈ దేశ మూలవాసులైన ఆదివాసులపై ఆదివాసుల హక్కులను హరించే విధంగా మావోయిస్టుల పేరుతో ఆదివాసులతోపాటు మావోయిస్టులను హత్యలు చేస్తూ ఎన్కౌంటర్లో మృతి చెందిన మృతదేహాలను బంధువులకు ఇవ్వకుండా రాజ్యాంగా స్ఫూర్తికి విరుద్ధంగా బిజెపి పార్టీ పాలన కొనసాగిస్తుందని వెంటనే ఆపరేషన్ కగర్ ను నిలిపివేయాలని ఆదాని అంబానీల కోసమే ఆపరేషన్ కగర్ పేరుతో బిజెపి ప్రభుత్వం అత్యంత పాషవీకంగా మావోయిస్టుల పైన ఆదివాసుల పైన హత్యకాండను కొనసాగిస్తుందని దీన్ని విరమించుకోవాలని మావోయిస్టులను అంతం చేయడం అమిత్ షా తరం కాదని ఇలాగే వ్యవహరిస్తే ప్రజల నుండి తీవ్రమైన తిరుగుబాటు మొదలవుతుందని కేంద్రంలో అధికారంలో ఉన్న మోదీ అమిత్ షా గుర్తించుకోవాలన్నారు వ్యక్తులను చంపవచ్చు కానీ వారి ఆలోచనలు వారి ఆశయాన్ని చంపలేరని ఈనెల 21వ తేదీన జరిగిన బూటకపు ఎన్కౌంటర్లో 27 మంది మావోయిస్టులను చంపివేశారని ఆ ఎన్ కౌంటర్ లో కేశంపేట మండలం వేముల్ నర్వ గ్రామానికి చెందిన విజయలక్ష్మీ అలియాస్ (భూమిక ) మరణించిందని చివరికి వారి శవాలను కూడా బంధువులకు ఇవ్వకుండా పోలీసులే కాల్చివేయడం ఎంతవరకు సమంజసం అని శవాలకు కూడా హక్కులు ఉంటాయని అనేది బిజెపి పాలకులు గుర్తించుకోవాలన్నారు ఈ దేశంలో బిజెపి ప్రభుత్వం జీవించే హక్కును కూడా కాలరాస్తుందని దేశాన్ని ఓవైపు కొల్లగొడుతున్న ఆదా నీ అంబానీలతో పాటు కార్పొరేట్ శక్తులకు కొమ్ముగాస్తూ పేద ప్రజలపై పేద ప్రజల కోసం పోరాడుతున్న ఆదివాసులపైన మావోయిస్టులపైన ప్రజాస్వామికవాదుల పైన హత్యకాండ ను కొనసాగిస్తుందన్నారు బిజెపి ప్రభుత్వం చేస్తున్న ఈ హత్యకాండను వెంటనే మానుకోవాలన్నారు లేదంటే భవిష్యత్తులో బిజెపి ప్రభుత్వానికి మోడీ అమిత్ షాకు బుద్ధి చెప్పాల్సి వస్తుందని వస్తుందన్నారు ఈ కార్యక్రమంలో పౌరహక్కుల సంఘం రాష్ట్రసహాయ కార్యదర్శి తిరుమలయ్య ఆదివాసి గిరిజన కాంగ్రెస్ రాష్ట్ర కో ఆర్డినేటర్ పి.రఘు బిఆర్ఎస్ నాయకులు మాజీ కార్పొరేషన్ చైర్మన్ రాజా వరప్రసాద్ బీఎస్పీ పార్టీ రంగారెడ్డి జిల్లా కన్వీనర్ దొడ్డి శ్రీనివాస్ సిపిఎం నాయకులు ఈశ్వర్ నాయక్ కార్మికసంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ పినపాక ప్రభాకర్ ప్రజా సంఘాల నాయకులు అర్జునప్ప జనార్ధన్ గొర్ల రాముబాల్ రాజ్ మందారం నరసింహులు శ్రీను రాంచందర్ రాములు రవి కుమార్ నరసింహులు గౌడ్ ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ఆకాష్ నాయక్ ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు...

# మే 30న ఉపాధి హామీ చట్ట రక్షణ కోసం కలేక్టర్ ముందు ధర్నాలను జయ ప్రదం చేయండి..

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీను నాయక్..
- బూర్గుల గ్రామంలో ఉపాధి హామీ కూలీలతో కర పత్రం విడుదల..



తొలి అడుగు, షాద్ నగర్, మే 27 : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టరక్షణ కోసం మరియు కూలీల వేతనాలు బకాయిలు వెంటనే విడుదల చేయాలని పట్టణ పేదలకు ఉపాధి పని పెట్టాలని రోజుకులి 600 ఇవ్వాలని కనీస పని దినాలు 200 కల్పించాలని ఈనెల 30న జరిగే కలెక్టరేట్ ముట్టడిలో పేదలందరూ పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు షాద్నగర్ నియోజకవర్గం కన్వీనర్ శ్రీను నాయక్ అన్నారు.. ఈ సందర్భంగా ఆయన ఫరూఖ్ నగర్ మండలం లోని బూర్గుల గ్రామం లో ఉపాధి హామీ పనిచేస్తున్న కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకుని ఈనెల ముట్టడికి సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు కార్మికులు ఐక్యంగా పోరడం చేయడం వలన గతంలో వామపక్ష ప్రభుత్వం ఒత్తిడి మేరకు యూపీ ప్రభుత్వం ప్రతి కుటుంబానికి వంద రోజులు పని గ్యారంటీ తీసుకొచ్చిన గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తివేయాలని కేంద్ర బిజెపి ప్రభుత్వం కుట్ర చేస్తున్నది దాన్ని తిప్పికొట్టేందుకు ప్రజలందరూ సంసిద్ధం కావాలన్నారు. అదేవిధంగా పెరిగిన నిత్యవసరాల ధరలకు అనుగుణంగా ఉపాధి కార్మికులకు కూలి డబ్బులు పెంచాలన్నారు అదేవిధంగా కొలతలు లేకుండా కూలీ డబ్బులు ఇవ్వాలని వారం వారం వేతనాలు చెల్లించాలని పేస్లిప్పలు పని ప్రదేశంలో తాగునీరు మెడికల్ కిట్టు కనీసం సౌకర్యాలు పనిముట్లు ప్రభుత్వం కల్పించాలని పని పదేశంలో ప్రమాదం జరిగితే ఎక్స్ గ్రేషియా కనీసం 10 లక్షలు చెల్లించాలని సమ్మర్ అలివెన్స్ కొత్తవారికి జాబ్ కార్డులు ఇవ్వాలని గడ్డపార తట్టా పారా. గొడ్డలి.పనిముట్లు ప్రభుత్వమే పంపిణీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అదేవిధంగా సీనియర్ మెట్లను ఫీల్డ్ అసిస్టెంట్ గా గుర్తించాలని ఫీల్డ్ అసిస్టెంట్ ను పర్మనెంట్ చేసి వారి జీతాలు పెంచి ఆరోగ్య భద్రత కల్పించాలని ఆయన ప్రభుత్వం నీ డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు నర్సింలు. స్వరూప. నర్సమ్మ. యాదమ్మ. కే రాములమ్మ. స్వాతి. సత్తెమ్మ. రాములమ్మ. జ్యోతి. బాలమణి.పుష్పమ్మ. కే రామలింగం ఇందిరమ్మ జి యాదయ్య జంగయ్య లక్ష్మమ్మా భారతమ్మ లక్ష్మమ్మా యాదమ్మ పద్మమ్మ జంగమ్మ బి చంద్రయ్య బి జంగయ్య జి అంజయ్య యాదయ్య క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు..


## ఉగ్రవాదానికి తుదిపుచ్చిన ఆపరేషన్ సింధూర్..

- భారత సైన్యానికి కృతజ్ఞతగా షాద్ నగర్ లో భారీ ర్యాలీ
- రేపు షాద్ నగర్ లో జరగబోయే తిరంగా ర్యాలీ విజయవంతం చేయాలి.. పసుపుల ప్రశాంత్ ముదిరాజ్



తొలి అడుగు, షాద్ నగర్, మే 27 : ఇటీవల పాకిస్తాన్ ఉగ్రవాదులు దాడికి దిగిన సందర్భంలో భారత దేశ సైన్యం అసాధారణ ధైర్యంతో ప్రతీకారం తీర్చిన ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావడం దేశ గర్వకారణం. వీర జవాన్లకు కృతజ్ఞతగా దేశభక్తిని వ్యక్తపరచడం కోసం రేపు మధ్యాహ్నం 4 గంటలకు షాద్ నగర్ పట్టణంలో ఒక భారీ తిరంగా ర్యాలీ నిర్వహించబడనుంది.ఈ ర్యాలీకి కులాలు మతాలు రాజకీయాలు అనేవి అడ్డుకాదు. ప్రతి దేశభక్తుడు ఈ ర్యాలీలో పాల్గొనాలి. దేశం కోసం ప్రాణాలు అర్పించిన వీర జవాన్లకు మనం ఇది కొంతమాత్రం రుణస్వీకారం.ఈ సందర్భంగా బీజేపీ యువ నాయకులు, బీసీ సేన రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్ మాట్లాడుతూ దేశ రక్షణ కోసం ప్రాణాలను అర్పించిన సైనికుల పట్ల కృతజ్ఞతగా ఈ ర్యాలీ నిర్వహిస్తున్నాం. ప్రతి దేశభక్తుడు ఈ ర్యాలీలో పాల్గొని భారత సైన్యానికి మద్దతుగా నినదించాలి. ఇది రాజకీయాలు కాదు దేశభక్తి అని పిలుపునిచ్చారు..

## నియోజకవర్గంలో మీ మంత్రి అభివృద్ధి ఎంత..?



- బీజేవైయం నాయకుల డిమాండ్

తొలిఅడుగు ప్రతినిధి, హుజురాబాద్, మే 27 : బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి కైలాసకోటి గణేష్, బీకేవైఎం జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు రాచపల్లి ప్రశాంత్ మాట్లాడుతూ.. జమ్మికుంట రైల్వే స్టేషన్ అభివృద్ధికి ఆధునీకరణకు సంబంధించిన ప్రతిపాదన రైల్వే మంత్రి కి పంపినట్లు 22 మే రోజున స్వయంగా కేంద్ర హెూంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ ప్రకటించింది మన అందరికీ తెలిసిందే, కానీ జమ్మికుంట కాంగ్రెస్ యువజన నాయకులు అవగాహన లేకుండా కేంద్ర మంత్రి చిత్రపటానికి వినతి పత్రం ఇచ్చినట్లు కేవలం మీడియాలో తన ఉనికిని కాపాడుకోవడం కోసం ఇలాంటి చిల్లర పనులు చేస్తున్నారని దీన్ని ఒక హాస్యాస్పద చర్యగా భావిస్తున్నాం అని విమర్శించారు, వరంగల్ నుంచి వయా హుజూరాబాద్ మీదుగా కరీంనగర్ నేషనల్ హైవే రోడ్ ను బండి సంజయ్ తీసుకువచ్చింది కాంగ్రెస్ నాయకులకు కనపడటం లేదా ? ఇల్లంతకుంట శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయాన్ని ప్రసాదం స్కీంలో భాగంగా అభివృద్ధి చేసే బాధ్యత పూర్తిగా నాది అని కేంద్ర మంత్రి బండి సంజయ్ తెలుపడం జరిగింది , హుజూరాబాద్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామ పంచాయతీకి సిసి రోడ్, డ్రైనేజీ, సానిటేషన్ కి నిధులు కేంద్ర ప్రభుత్వమే నిధులు ఇస్తుంది, ఇవ్వన్నీ నిజం కాదా అని ప్రశ్నించారు, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 18 నెలలు గడిచినా ఒక్క ఇందిరమ్మ ఇళ్లు కట్టించి ఇవ్వలేదని,15000 రైతుబంధు ,విద్యార్థినులకు స్కూటీ ,మహిళలకు 2500 రూపాయలు ఇవ్వలేదని, రెండు వేల ఫించన్ నాలుగు వేలకు పెంచలేదని కనీసం ఒక కొత్త ఫించన్ కూడా ఇవ్వలేని కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ ఉనికి కోసం చిల్లర రాజకీయాలు చేయడం మానుకోవాలని హితవు పలికారు మొదటిసారి ఎమ్మెల్యే గా గెలిచి మంత్రి పదవిలో ఉన్న ప్రస్తుత జిల్లా మంత్రి ఏం అభివృద్ధి చేశారో ,గెలిచి మంత్రి పదవి వచ్చిన తర్వాత ఇంతవరకు నియోజకవర్గానికి ఎందుకు రాలేదు దీనికి యువజన కాంగ్రెస్ నాయకులు సమాధానం చెప్పాలి అని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో శ్రీవర్తి అఖిల్, పసునుటి శివ నాగరాజు, శ్రీవర్తి ప్రవీణ్, సిరియాల విజయ్, గణేష్, శ్రీనివాస కార్తీక్, శివ, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్తలు చేసిన పనులకే బిల్లులు చెల్లిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- ప్రభుత్వం బిల్లులు చెల్లిస్తే సర్పంచుల ముందస్తు అరెస్టులు ఎందుకు
- మాజీ సర్పంచ్ బింగి కరుణాకర్




తొలిఅడుగు, హుజురాబాద్, మే 27 : కాంగ్రెస్ ప్రభుత్వం బిల్లులు చెల్లిస్తే మాజీ సర్పంచ్లను ముందస్తు అరెస్టులు ఎందుకు చేస్తున్నారని మాజీ సర్పంచ్ బింగి కర్ణాకర్ అన్నారు. కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణంలోని పోలీస్ స్టేషన్లో మంగళవారంఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం రెండు రోజుల క్రితం గ్రామపంచాయతీ బిల్లులు 153 కోట్ల 10 లక్షల వరకు ఉన్న9990 బిల్లులు చెల్లించినట్లు, ఎస్ డి ఎఫ్ గ్రాండ్ కింద 85 కోట్లు చెల్లించినట్లు ప్రకటనల ద్వారా ప్రగల్ బాలు పలుకుతుందని అన్నారు. గత ప్రభుత్వంలో చేసిన పనులు పనులు కావా ఈ ప్రభుత్వంలో చేసిన పనులకే కాంగ్రెస్ కార్యకర్తలకే బిల్లులు చెల్లిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.

గత ప్రభుత్వంలో కేసీఆర్, కాంగ్రెస్ ప్రభుత్వంలో రేవంత్ రెడ్డి మాజీ సర్పంచ్లకు సంబంధించినటువంటి బిల్లులు ఇప్పటివరకు చెల్లించలేదన్నారు. సర్పంచ్లను ముందస్తు అరెస్టు చేస్తూ మానసికంగా ఆర్థికంగా వంగదీసే ప్రయత్నం చేస్తుందని రాపోయారు. గత ప్రభుత్వంలో పనిచేసిన పెద్దపెద్ద కాంట్రాక్టర్ల దగ్గర కమిషన్లు తీసుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వం బిల్లులు చెల్లిస్తుందని ఆరోపించారు. వెంటనే బిల్లులు చెల్లించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు మనోహర్, లక్ష్మారెడ్డి, తిరుమల-తిరుపతి, నిరోషా -కిరణ్ తో పాటు తదితరులు ఉన్నారు.

## గంజాయి వేటలో పోలీసులు

- గ్రేసి డాగ్ స్క్వాడ్ తో తనిఖీలు







తొలిఅడుగు, మణుగూరు, మే 27 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలొ గంజాయి నియంత్రణ చర్యల్లో భాగంగా మంగళవారం మండల కేంద్రంలో నార్కోటిక్ గ్రేసీ డాగ్ స్క్వాడ్ తో పోలీసులు ఆకస్మికంగా సోదాలు చేపట్టారు.గంజాయి సప్లై చేస్తున్నారనే సమాచారంతో ఈ తనిఖీలు చెప్పట్టినట్లు అశ్వాపురం ఎస్ఐ మధు ప్రసాద్ పేర్కొన్నారు. ఎస్ ఐ మధు ప్రసాద్ ఆధ్వర్యం లో చవిటిగూడెంలో అనుమానిత గంజాయి సేవించే వ్యక్తుల ఇండ్లను గంజాయి దాచిపెట్టేందుకు అవకాశం ఉన్న పొదలు పెరిగివున్న ఖాళీ స్థలలల్లో నార్కోటిక్ గ్రేసి డాగ్ స్క్వాడ్ తో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనను గమనిస్తూ ఉండాలని వారికి ఎప్పటికప్పుడు పలు అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. ప్రజల ప్రాణాలకు హాని చేసే గంజాయి లాంటి మత్తు పదార్థాలను నిర్మూలించడంలో ప్రజలు, యువత కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. మండలంలో గంజాయి మూలాలను తొలగించడం కోసం అశ్వాపురం పోలీసులు పటిష్ఠంగా పనిచేస్తున్నామన్నారు. ఈ తనిఖీల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గిరిజన మహిళా సమాఖ్యల ద్వారా ఇసుక ర్యాంపుల ఏర్పాటుకు అన్ని చర్యలు తీసుకోవాలి. మైనింగ్ శాఖ ఎండి భవేష్ మిశ్రా ఐ ఏ ఎస్.

తొలిఅడుగు, మణుగూరు, మే 27 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పీసా యాక్ట్ ప్రకారం మహిళా సమాఖ్యల ద్వారా ఇసుక ర్యాంపుల ఏర్పాటు మరియు నిర్వహణకు అన్ని చర్యలు చేపట్టాలని మైనింగ్ శాఖ ఎండి భవిష్య మిశ్రా ఐ ఏ ఎస్ అన్నారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశం మందిరంలో గిరిజన సమైక్యల ద్వారా ఇసుక ర్యాపుల ఏర్పాటు మరియు నిర్వహణకు తీసుకోవలసిన చర్యలపై జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, భద్రాచలం ఐ టిడిఏ పి. ఓ రాహుల్ మరియు ములుగు ఐటీడీఏ పీవో చిత్ర మిశ్రతో కలిసి టిజీ ఎం డి సి, ఐ టి డి ఏ మరియు మైనింగ్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా ముందుగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ జిల్లాలో ఉన్నటువంటి ఇసుక ర్యాంపుల వివరాలు మరియు ప్రస్తుతం ఇసుక రాంపుల నిర్వహణలో చేపడుతున్న పద్ధతులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మైనింగ్ శాఖ ఎండికి వివరించారు. అనంతరం మైనింగ్ శాఖ ఎండి భవేష్ మిశ్రా మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజన సొసైటీల ద్వారా ఇసుక ర్యాంపుల నిర్వహణ చేపట్టడం ద్వారా గిరిజన కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెంది వారి జీవ నోపాధి పెంపొందించుకోవడానికి ఎంతగానో తోడ్పడుతుందన్నారు. గిరిజన మహిళా సంఘాల ద్వారా ఇసుక ర్యాంపుల నిర్వహణకు ఐటిడిఎ ద్వారా అవసరమైన వాహనాలు మరియు యంత్ర పరికరాలు సమకూర్చడం జరుగుతుందన్నారు. దీని ద్వారా గిరిజన మహిళా సమాఖ్యలకు మూడు రెట్ల అధిక ఆదాయం సమకూర్తుందన్నారు.ఇసుక ర్యాంపుల నిర్వహణకు ఏజెన్సీ ప్రాంతమైన గిరిజనులకు ఐటీడీఏ మరియు మైనింగ్ శాఖ అధికారులు సరైన అవగాహన కల్పించాలన్నారు. ఏర్పాటు చేసే ప్రతి ఇసుక రాంపులలో మహిళా సమాఖ్యలకు తోడ్పాటున అందించే విధంగా ఐటిడిఏ నుండి ఒక అధికారి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 8 మరియు ములుగు జిల్లాలో మూడు ఇసుక ర్యాంపులు ఏర్పాటుకు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ములుగు మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రెండు వారాల్లో ఇసుక ర్యాంపులకు ఏర్పాటుకు ఉత్సాహవంతులైన మహిళా సమాఖ్య సభ్యులను గుర్తించాలన్నారు. ముందుగా ప్రయోగాత్మకంగా ములుగు మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో ఒక ఇసుక ర్యాంపును ప్రారంభించే విధంగా వారికి శిక్షణ అందించాలని సూచించారు. గిరిజన మహిళలు సమర్ధవంతంగా ఇసుక ర్యాంపుల నిర్వహణ చేయడానికి అన్ని విధాల ప్రోత్సాహకాలు అందిస్తామన్నారు. సమావేశంలో కొత్తగూడెం ఆర్డీవో మధు, భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు, స్పెషల్ ఆఫీసర్ అశోక్ కుమార్, తెలంగాణ ఖనిజాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు మేనేజర్ శంకర్ నాయక్, ఏడి మైన్స్ దినేష్ కుమార్ మరియు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.






# శిధిలావస్థలో కేసి క్యాంపు క్వార్టర్లు ఖాళీ చేయాలని అధికారులు చెప్పిన ససే మీరా అంటున్న వాసులు..

– ప్రమాదం జరిగితే బాధ్యులు ఎవరు?

తొలిఅడుగు, హుజురాబాద్, మే 27 : హుజూరాబాద్ లో ఇరిగేషన్ విభాగం కెసి క్యాంపును గత 40 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేయడం జరిగింది. ఇరిగేషన్ విభాగంలో విధులు నిర్వహించే ఉద్యోగులకు నివాసం కోసం క్యాంపులో క్వార్టర్లు నిర్మాణం కూడా జరిగింది. కాలక్రమేనా ఇరిగేషన్ ఉద్యోగులు పదవీ విరమణ చెందడం తోపాటు కేసి క్యాంపు లోని ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఇక్కడి నుంచి తరలి వెళ్లడంతో ఇక్కడ ఉన్న క్వార్టర్లు ఖాళీ చేయడం జరిగింది. దీంతోపాటు నిర్మాణం జరిగి 40 సంవత్సరాలు పూర్తి కావడంతో పూర్తిగా శిథిలావస్థకు క్వార్టర్లు చేరుకున్నాయి. ఇదిలా ఉంటే ఇప్పటికే సంబంధిత విభాగం నుంచి క్వార్టర్లు పూర్తిస్థాయిలో తొలగించాలని నిర్ణయం తీసుకోవడం కూడా జరిగింది. అయితే ఇరిగేషన్ విభాగంతో ఎలాంటి సంబంధం లేని కొన్ని కుటుంబాలు ఇరిగేషన్ అధికారులను పలు విధాలుగా ఒప్పించి ఇక్కడే నివాసం ఉంటున్నారు. క్వార్టర్లలో నివాసం ఉంటున్నందుకు ఇక్కడి ఇరిగేషన్ విభాగానికి కొంత డబ్బులు కూడా చెల్లించేవారు. అసలు నివాస యోగ్యానికి పనికిరాని క్వార్టర్లలో భయం భయం మధ్యన నివాసం కొనసాగిస్తున్నారు. వర్షాకాలం వచ్చిందంటే చాలు క్వార్టర్ల లో పెచ్చులు ఊడుతూ ప్రమాదాలకు కారణం అవుతున్నాయి. ఇప్పటికే చాలావరకు క్వార్టర్లు పూర్తిస్థాయిలో కూలిపోయాయి. అయితే ఇందులో చాలావరకు క్వార్టర్లు ప్రమాదం అంచుల్లో ఉన్నప్పటికీ నివాసం ఉంటున్నారు.

అధికారులు ఎన్నిసార్లు ఖాళీ చేయాలని నోటీసులు ఇచ్చినప్పటికీ వాటిని ఖాళీ చేయకుండా అధికారులకు సైతం కొంతమంది ప్రజా ప్రతినిధులతో చెప్పించి మరి అక్కడ నివాసం ఉంటున్నారు. చేసేదేమీ లేక ఇరిగేషన్ అధికారులు కూడా వదిలేశారు. ఇదిలా ఉండగా ఇటీవలే కచ్చితంగా క్వార్టర్లు ఖాళీ చేయాలంటూ కోర్టు నుంచి సైతం అధికారులు నివాసం ఉంటున్న వారికి నోటీసులు పంపారు. దీంతో కేసి క్యాంపులో చాలా కుటుంబాలు కాళీ చేసినప్పటికీ కొన్ని కుటుంబాలు మాత్రం నోటీసులను కూడా లెక్క చేయకుండా ఖాళీ చేసేదే లేదని భీష్మించుకొని కూర్చున్నారు. అధికారులు అంతటితో ఆగకుండా వారికి వాటర్ సప్లై తో పాటు విద్యుత్ సరఫరాను నిలిపి వేసినప్పటికీ ఖాళీ చేయడం లేదు. కోర్టు పంపిన నోటీసులకు సైతం కౌంటర్ గా కేసు వేయాలని ఆలోచిస్తున్నారే తప్ప ప్రమాదం గురించి ఏ మాత్రం ఆలోచించడం లేదు. అసలు ఆ క్వార్టర్లలో ఏముందని అక్కడే ఉంటున్నారో అర్థం కావడం లేదని పరువు ప్రశ్నిస్తున్నారు. ఇరిగేషన్ విభాగంతో సంబంధంలేని బయటివారు గత కొన్ని సంవత్సరాలుగా ఇక్కడే ఉంటున్నారు. ప్రస్తుతం వర్షాకాలం రాబోతున్న తరుణంలో వర్షానికి క్వార్టర్లు కూలిపోయి ప్రమాదం జరిగి



ప్రాణ నష్టం జరిగితే బాధ్యత ఎవరు వహిస్తారో తెలియని పరిస్థితి నెలకొంది. ఇరిగేషన్ విభాగం అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారిని అక్కడి నుంచి వేరే సురక్షిత ప్రాంతాలకు తరలించే చర్యలు పటిష్టంగా తీసుకోవాలని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇరిగేషన్ అధికారులతో సాధ్యం కాకపోతే జిల్లా కలెక్టర్ దీనిపై ప్రత్యేక శ్రద్ధ చూపి కెసి క్యాంపులో నివాసముంటున్న వారిని కాళీ చేయిస్తే బాగుంటుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా క్యాంపులో నివాసం ఉంటున్న కొద్ది కుటుంబాలు వారి మొండితనాన్ని విడనాడి క్యాంపు కాళీ చేయాలని పలువురు కోరుతున్నారు.

# రైలు ఢీకొని వ్యక్తి మృతి..

హెచ్.బి.ఎల్ రైల్వే స్టేషన్ సమీపంలో ఘటన..



తొలి అడుగు, షాద్ నగర్, మే 27 : రైలు ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన రంగారెడ్డి జిల్లా నందిగామ మండల పరిధిలో హెచ్.బి.ఎల్ రైల్వే స్టేషన్ సమీపంలో చోటుచేసుకుంది.. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఛత్తీస్ ఘడ్ రాష్టానికి చెందిన రమేష్ గా గుర్తించారు. మృతి చెందిన వ్యక్తి తిమ్మాపూర్ ఈటా సబ్బు కంపెనీ లో పని చేస్తున్నాడు.ఈరోజు ఉదయం సుమారుగా 9 గంటల ప్రాంతంలో రైలు ఢీ కొని మృతి చెందాడు. సమాచారం అందుకున్న షాద్ నగర్ రైల్వే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు వెల్లడిస్తున్నారు.. తిమ్మాపూర్ స్టేషన్ మాస్టర్ రహామత్ పిర్యాదు మేరకు షాద్ నగర్ హెడ్ కానిస్టేబుల్ మల్లేశ్వర్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.. మృతదేహానికి పోస్ట్ మార్టం నిమిత్తం షాద్ నగర్ ప్రభుత్వ హాస్పత్రికి తరలించారు..

# ఉత్తమ నాట్య గురువు పురస్కారాన్ని అందుకున్న నవనీత గౌడ్





తొలిఅడుగు, నిజామాబాద్, మే 27 : నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ శివాని నృత్య కళాశాల గురువు తాళ్లపల్లి నవనీత గౌడ్ కు అరుదైన గౌరవం దక్కింది. హైదరాబాద్ లోని రవీంద్ర భారతి లో సిరాజ్ డాన్స్ ,ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో భారతీయ కళా వైభవం -2025 కార్యక్రమంలో నాట్య గురువులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రిటైర్డ్ జడ్జి డా.బుర్గుల మధుసుదన్, సరస్వతి ఉపాసకులు దైవజ్ఞ్ శర్మ,ప్రొడ్యూసర్,నటి డా.రాజ కౌశిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో ప్రతిభ ను చాటుకున్న వారిని ఘనంగా సన్మానించారు. ఇందులో భాగంగా నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన నవనీత గౌడ్ కు ఉత్తమ నాట్య గురువు పురస్కారం అందుకున్నారు. రవీంద్రభారతిలో నవనీత గౌడ్ తన శివాని అకాడమి ఆధ్వర్యంలో చిన్నారులు భరతనాట్యం, కూచిపూడిలో పాల్గొని తమ ప్రతిభను చాటారు. నవనీత గౌడ్ శివాని నాట్యమండలిని నెలకొల్పి చిన్నారులకు నృత్యంలో శిక్షణ ఇస్తూ వారిని జిల్లా,రాష్ట్ర స్థాయిలో పోటీలకు పంపి మంచి గుర్తింపు తెచ్చుకుంటున్నారు. అలాగే ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలలో చదివే చిన్నారులకు భరత నాట్యం , కూచి పూడి నృత్యాల తరగతులు నిర్వహిస్తూ చిన్నారులను నృత్యంలో మంచి గుర్తింపు తెస్తున్నారు. నాట్య గురువు నవనీత గౌడ్ ను రాష్ట్ర స్థాయి నాట్య గురువు పురస్కారం దక్కడం పట్ల జిల్లా ప్రజలు,ప్రముఖులు,కళాకారులు అభినందనలు వ్యక్తం చేస్తున్నారు.

# ప్రతిపక్షాలు ఉనికి కాపాడుకోవటానికే అధికార పార్టీ కాంగ్రెస్ పై బురద జల్లుతున్నాయి :

- మార్కెట్ చైర్మన్ యాట గీతా నర్సింహ
- బీజేపీ, బీ.ఆర్.ఎస్ చీకటి స్నేహం మరోసారి బయటపడింది: మార్కెట్ కమిటీ చైర్మెన్ యాట గీతా నర్సింహ
- రైతుల జీవితాలతో ఆడుకుంటున్న బీజేపీ,బీ. ఆర్.ఎస్



తొలిఅడుగు, కల్వకుర్తి, మే 27 : కల్వకుర్తి నియోజకవర్గం (అమనగల్ ): కల్వకుర్తి నియోజకవర్గం లోని ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలో ప్రతిపక్ష నాయకులు రైతులను రెచ్చగొట్టే వచనంలో ఉన్నారు.ప్రతిపక్షాలు(బీజేపీ, బీ. ఆర్.ఎస్) ఉనికి కాపాడుకోవటానికే అదికార పార్టీ కాంగ్రెస్ పై బురద జళ్ళుతున్నాయి అని, మరోసారి బీజేపీ,బీ.ఆర్.ఎస్ చీకటి స్నేహం బయట పడిందని మార్కెట్ చైర్మన్ యాట గీతా నర్సింహ అన్నారు. రైతుల దగ్గరికి వెళ్లి వాస్తవాలు తెలుసుకొని ధర్నాలు, రాస్తారోకోలు చెయ్యాలి, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతును రాజును చేసింది,రైతులకి గిట్టుబాటు ధర, సన్నలకి 500 ల బోనస్, రైతులకి ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ చేసిన ఘనత రేవంత్, ప్రజా ప్రభుత్వంది అని చైర్మెన్ అన్నారు. ప్రకృతి వల్ల తడిచిన ధాన్యానికి మమ్మల్ని బాద్యుల్ని చేయటం తగదు, అయినా కూడ తడిచిన ప్రతి గింజను ప్రజా ప్రభుత్వం కొంటుంది. నిన్న పనికట్టుకుని బీజేపీ,బీ. ఆర్. ఎస్ నాయకులు ధర్నాలు చెయ్యటం సిగ్గు చేటు, ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్లోనూ రైతులకి ఎలాంటి ఇబ్బంది కలగకుండా చరిత్రలో ఎప్పుడు లేని విధంగా మా సొంత డబ్బులతో రైతులకి నీళ్లు,మధ్యానం అన్నం పెడతుంటే బీజేపీ, బీ. ఆర్. ఎస్ నాయకులు ఓర్వలేక మా ప్రజా ప్రభుత్వం పై బురదజల్లుతున్నారు. కబార్దార్ ప్రతిపక్ష(బీజేపీ, బీ. ఆర్.ఎస్) నాయకుల్లారా, కేసీఆర్ పది సంవత్సరాలు పరిపాలనలో రైతులను పట్టించుకున్న పాపాన పోలేదు. కేంద్రములో ఉన్న బీజేపీ ప్రభుత్వం నల్ల చట్టాలతో రైతుల నడ్డి విడిచింది, మీరు మా ప్రజా ప్రభుత్వం పై ఆరోపణలు చెయ్యటం సిగ్గు చేటు అని చైర్మెన్ అన్నారు. మార్కెట్ లో రైతులకి కావాల్సిన అన్ని వసతులు కవర్లు, తడి పత్రాలు,గోనబస్తాలు ఇస్తున్నాం,మంచినీళ్ళు, అన్నం మంచి మంచి వసతులు రైతులకి కల్పిస్తున్నాం.చరిత్రలో ఎప్పుడు రైతులకి ఇవ్వని, ఏ ప్రభుత్వంలో ఇవ్వని గిట్టుబాటు ధర ఇస్తూ, ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్లో రైతుల దగ్గర రోజుకి 4000 బస్తాలు కోనుగోలు చేస్తూ, ఇప్పటి వరకు 1,36,351 పైనే (ఒక లక్ష, ముప్పే ఆరు వేల,మూడువందల యాభై ఒక ) బస్తాలు రికార్డు స్థాయిలో కొన్న ప్రభుత్వం మా ప్రజా ప్రభుత్వం అని అన్నారు చైర్మన్ . మా ప్రజా ప్రభుత్వం చేస్తున్న మంచిని ఓర్వలేక పనికట్టుకుని బీజేపీ, బీ. ఆర్.ఎస్ నాయకులు మాపై, మా ప్రభుత్వం పై బురద చల్లాలని చూస్తే రైతులే మీకు తగిన బుద్ధి చెప్పుతారని మార్కెట్ కమిటి చైర్మన్ యాట గీతా నర్సింహ ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీజేపీ, బీ. ఆర్. ఎస్ నాయకులకి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెసు అధ్యక్షులు యాట నర్సింహ ముదిరాజ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ అంజయ్య గుప్తా, వస్పుల శ్రీశైలం, తాళ్ళ రవీందర్, కండె పాండు రంగయ్య, వెంకట్ రెడ్డి,జంగయ్య గౌడ్,అజీమ్, జల్ల రమేష్ గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు వస్పుల శ్రీకాంత్, పట్టణ అధ్యక్షులు వస్పుల మానయ్య, విటాయిపల్లి మాజీ సర్పంచ్ పర్వతాలు,వెంకటేష్, జంతుక అనిల్,గౌస్ మీడియా కన్వీనర్ కొప్పు విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

